క్లుప్తంగా

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి


మాట్లాడుతున్న హరికృష్ణ

చొప్పదండి: విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సింహాచలం హరికృష్ణ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... అంబేడ్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు విద్యలో రాణించడం వల్లే గొప్పవారుగా ఎదిగారని, ఉన్నత పదవులను అలంకరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామం నుంచి ఎస్సారెస్పీ కాకతీయ కాలువపై మోతె బ్రిడ్జి వరకు తారురోడ్డు నిర్మాణానికి శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రూ.1.20 కోట్లు మంజూరయ్యాయని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తారు రోడ్డు నిర్మాణం ఎనిమిది గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, ముద్దం తిరుపతిగౌడ్, పురం రాజేశం, మునిగాల చందు, గుంటి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

30 మందికి ఆర్థిక భరోసా


సరుకులు, నగదు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చొప్పదండి: పట్టణంలోని పేద కుటుంబాలకు చెందిన 30 మందికి గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక భరోసా కింద నగదు, నిత్యావసరాలు అందజేశారు. ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పాలు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి ఆధ్వర్యంలో ఇరవై కుటుంబాలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థికసాయం, సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీవో అనుమల్ల రాజు, దూస కై లాసపతి, వల్లాల మహేశ్, వల్లాల తార, సిరిపురం ఆంజనేయులు, కళ్యాణపు శ్రీనివాస్, దూస అనసూయ, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు, హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులతో కలిసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సోమవారం బొమ్మనపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు.

బీసీ నాయకుల సన్మానం

హుజూరాబాద్: బీసీ హక్కుల సాధనకు దీక్ష, ఉద్యమాలు చేస్తున్న బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్‌ను పలువురు బీసీ నాయకులు సోమవారం హుజూరాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీనివాస్, సురేశ్, జ నార్దన్, వెంకన్న, సునీత, కుమార్, అనురాగ్, మధుకర్‌రావు, శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నంలో గ్రామసభ

శంకరపట్నం: ఇటుక బట్టీలకు కేశవపట్నం పెద్ద చెరువు నుంచి మట్టి తరలింపుపై జీపీఆవరణలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఇటుక బట్టీ వ్యాపారి మట్టి తరలింపు కోసం జీపీలో దరఖాస్తు చేసుకోగా గ్రామసభ నిర్వహించామని, కొంతమంది అభ్యంతరం తెలిపినట్టు ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు.

స్కూటీ దగ్ధం

వీణవంక: వల్భాపూర్ గ్రామ బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి స్కూటీని తీసుకొచ్చి తగలబెట్టారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పోలీసులకు సమాచారం అందించగా దర్యాప్తు చేస్తున్నారు.

శివ పంచాక్షరి మంత్ర జపం



కోటి శివ పంచాక్షరి మంత్ర జపం ప్రారంభోత్సవంలో భక్తులు, తదితరులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి దేవాలయం(బొమ్మలగుడి)లో ధనుర్మాసం మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని అన్నపూర్ణ సేవా సమితి, భవానీ భజన మండలి ఆధ్వర్యంలో సోమవారం కోటి శివ పంచాక్షరి మంత్ర జపం (ఓం నమఃశివాయ) కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి ఒకటో తేదీ వరకు కొనసాగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రూ.50 వేలు విరాళం

రామడుగు: రామడుగులోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన తోట కృష్ణకవిత దంపతులు రూ.యాభై వేల విరాళం ప్రకటించారు.

వైభవంగా మహా పడిపూజ

రామడుగు: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి (షాపురం) దేవాలయం ఆవరణ, తిర్మలాపూర్‌లోని పన్యాల తిరుపతి,ప్రేమలత ఇంట్లో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ గురుస్వాములు తోట శ్రీనివాస్, జీకే, హరిశర్మ, ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వా మివారికి పంచామృతాలతో అభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలు చేయగా అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిత్య పూజ ప్రారంభం

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం నుంచి వేద పండితులు కంచి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రమాలు ప్రారంభించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు పూజలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవా లయం అభివృద్ధి కమిటీ చైర్మన్ రమేశ్, సీతారాంరెడ్డి, బుచ్చిరాములు, రెడ్డి సంఘం అధ్యక్షుడు పీచు రాంకృష్ణారెడ్డి, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రేణికుంట అశోక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు


తిర్మలాపూర్‌లో అయ్యప్ప పడిపూజ


శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో...

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి


సీఎంకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: చొప్పదండి నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేసినట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నత చదువులకు గంగాధరతో పాటు చుట్టుపక్కల మండలాల్లోని విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని, పేద, మధ్య తరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువు మధ్యలో మానేస్తున్నారని సీఎంకు వివరించగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

రసాభాసగా సహకార సంఘం సర్వసభ్య సమావేశం


రుణమాఫీపై మాట్లాడుతున్న రైతులు

వీణవంక: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘంలో చైర్మన్ మువ్వరపు విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. ఈసందర్భంగా సీఈవో ప్రకాశ్‌రెడ్డి వార్షిక నివేదిక సభ్యులకు చదవి వినిపించారు. అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో మాఫీ ఎందుకు చేయలేదని రైతు కామిడి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీలో రూ.10 కోట్ల రుణాలు ఉండగా కేవలం రూ.4 కోట్ల వరకే రుణమాఫీ చేయడంతో చాలా మంది రైతులు నష్టపోయారని పలువురు రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... రైతుల సహకారంతో సొసైటీ భవన నిర్మాణం పూర్తవుతుందని, సంఘం అభివృద్ధికి సహకారం అందించడం అభినందనీయమన్నారు. వైస్ చైర్మన్ మేరి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్ రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన నాయకులు


మాజీ సీఎం కేసీఆర్‌తో పెనుకుల తిరుపతి

చిగురుమామిడి: మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రైతు సమన్వయ సమితి చిగురుమామిడి మండల మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, ఇందుర్తి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎస్‌కె సిరాజ్‌పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాండ్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ లంబాడిపల్లి గ్రామ మాజీ అధ్యక్షుడు నాగెల్లి రాజిరెడ్డి ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిశారు. చిగురుమామిడి మండలంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని కేసీఆర్ అడిగినట్లు చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారని తెలిపారు.



రామడుగు: మండలంలోని వెదిర జిల్లా పరిషత్ పాఠశాల వెనుక కొన్ని రోజులుగా తాగునీటి పైపులైన్ లీకేజీ అవుతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, ఇప్పటికైనా స్పందించి లీకేజీకి మరమ్మతు చేసి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రావణ్‌కుమార్, ఎంపీవో, సెల్ నంబర్: 92912 41882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227


విరాళం అందజేస్తున్న నాయకుడు శ్రీనివాస్


విరాళం అందిస్తున్న భాస్కర్ దంపతులు

అన్నదాన ట్రస్టుకు విరాళం

చొప్పదండి: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అన్నదాన ట్రస్టు నిర్వహణకు సోమవారం పట్టణానికి చెందిని పొరండ్ల ఉమారాణి,భాస్కర్ దంపతులు, రూ.18,116, దూస లావణ్య, రాము దంపతులు రూ.18,117 విరాళం అందించారు. కార్యక్రమాల్లో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెకంటేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణగౌడ్, కోశాధికారి దండె సత్యానందం, మునిగాల సుధాకర్ గౌడ్, ఎన్నం మునీందర్, ఎలిగేటి రాములు, గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, కటుకం మహేశ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయానికి స్వాముల అన్నదానం కోసం హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, నాయకుడు గందె శ్రీనివాస్ సోమవారం ఆలయ కమిటీకి రూ.యాభై వేల విరాళం ప్రకటించారు. గందె సాంబయ్య వీరలక్ష్మి జ్ఞాపకార్థం విరాళం అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటి శ్రీనివాస్, దురై రాజు, భారత ప్రభాకర్, స్వాములు పాల్గొన్నారు.


దీక్షలో మాట్లాడుతున్న జక్కని సంజయ్‌కుమార్, నాయకులు

బీసీలు రాజకీయంగా ఎదగాలి

హుజూరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోటా పెంచాలని ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుజక్కని సంజయ్ కుమార్ కోరారు. బీసీల వాటా పెంచాలని కోరుతూ సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఒకరోజు నిరాహార దీక్షకు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండాలని, బీసీలు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ కృష్ణారావు, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్, బీఆర్ఎస్ అధ్యక్షులు బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతివ్వాలి



శంకరపట్నం: సమస్యలు పరిష్కరించాలని 17న హైదరాబాద్‌లో చేపట్టే ధర్నాలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని ఎంపీడీవో కృష్ణప్రసాద్‌కు గ్రామపంచాయతీ కార్మి కులు సోమవారం వినతిపత్రం అందించారు. మండల అధ్యక్షుడు సారయ్య, సమ్మయ్య, జనార్దన్, కృష్ణ, రవి, ఎల్లయ్య, స్వరూప, భవాని, వెంకటేశ్, పోచయ్య పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ


విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను రీజినల్ జాయింట్ డైరెక్టర్ కె.సత్యనారాయణరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్, పూర్తయిన సిలబస్, విద్యార్థుల శక్తి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో మధుసూదనాచారి, హెచ్ఎం శ్రీనివాస్, టీచర్లు పాల్గొన్నారు.

చింతలపల్లి బూత్ కమిటీ

శంకరపట్నం: మండలంలోని చింతలపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డిని ని యమించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, వెంకట్‌రెడ్డి, కొంరయ్య, సంపత్, శివారెడ్డి ఉన్నారు.



సన్మానం


యువకుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌కు చెందిన రామడుగు సిద్ధార్థ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఉద్యోగం సాధించిన నేపథ్యంలో సోమవారం గ్రామస్తులు సిద్ధార్థను ఘనంగా సన్మానించారు. ఇదే గ్రామానికి చెందిన భూమాడి చంద్రారెడ్డి కూతరు సంధ్య సీఐఎస్ఎఫ్‌గా ఎంపిక కావడంతో ఆమెను కూడా గ్రామస్తులు సన్మానించారు. వారికి ప్రోత్సాహం అందజేయడంతో పాటు తల్లిదండ్రులను మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. మండలంలోని దేశాయిపేటకు చెందిన గజ్జెల శ్రావణ్ సీఆర్‌పీఎఫ్‌గా ఎంపిక కావడంతో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

మాచనపల్లిలో...


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అధికారులు

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు శ్రీనివాస్ ఎస్‌బీఐ లైఫ్‌లో పాలసీలు చేయిస్తూ, వినియోగదారులకు సేవలు అందిస్తూ వంద పాలసీలతో రూ.యాభై లక్షల ప్రీమియం చేసినందుకు ఎస్‌బీఐ తెలంగాణ రీజినల్ మేనేజర్ వంశీధర్‌రెడ్డి, డిప్యూటీ రిజనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డివిజల్ మేనేజర్ సుధాకర్ సోమవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్ టాప్ లైఫ్ మిత్రగా వియత్నాం, పారిస్ ట్రిప్ అర్హత సాధించనందుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ బహూకరణ

చొప్పదండి: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు సిరిపురం రాజేందర్, రమ దంపతులు సోమవారం రూ.28 వేల విలువ గల సౌండ్ సిస్టమ్‌ను పాఠశాల యాజమాన్యానికి బహూకరించారు. ఈసందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు స్టేజీ ఫియర్‌ను అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, హెడ్ కానిస్టేబల్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ


మెడల్స్ సాధించిన విద్యార్థులతో సీఐ తిరుమల్‌గౌడ్, తదితరులు

హుజూరాబాద్: వరంగల్ జిల్లాలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. విద్యార్థులను సీఐ తిరుమల్‌గౌడ్ ప్రత్యేకంగా, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ జిల్లా శాఖాధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, ఎస్ఐ యూసుఫ్ ఆలీ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఖాలీద్ హుస్సేన్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

టీబీ నిర్ధారణైతే భయపడొద్దు


బోర్నపల్లిలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మానకొండూర్‌లో అధికారులతో వైద్య సిబ్బంది

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి, సింగాపూర్ గ్రామాల్లో సోమవారం టీబీ నిశ్చయ్ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు మాట్లాడారు. రెండు వారాల పాటు దగ్గు, జ్వరం వాసనతో కూడిన తెమడ, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలుంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. నిరక్షరాస్యత, పోషకాహార లోపం ఉన్నవారికి టీబీ ఎక్కువగా వస్తుందని, వ్యాధి నిర్ధారణ అయితే భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో చెల్పూర్ వైద్యాధికారులు మధు, జెహ్రా, సీహెచ్‌వో శ్యామ్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, విజేందర్‌రెడ్డి, టీబీ వ్యాధి సిబ్బంది కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను సందర్శించిన అధికారులు

మానకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను టీబీ క్యాంపెయినింగ్ కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెన్సీ ప్రోగ్రాం అధికారులు సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా హాస్పిటల్లో టీబీ పేషెంట్ల రికార్డులను తనిఖీ చేసి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో డా. విష్ణు, బ్లెస్సీ, సౌమ్య, ఎండీ. సల్మాన్, సీహెచ్ఓ రాజునాయక్, సూపర్‌వైజర్ ఎండీ. జుబేర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాయకులు

మానకొండూర్: కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిందని, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండానే సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి నివేదికల్లో రూ.కోట్ల నిధులు తీసుకువచ్చానని ఎమ్మెల్యే కాగితాల్లో మాత్రమే లెక్కలు చూపెడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులను ప్రగతి నివేదికలో ఎందుకు చూపెడతలేరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఇసుక, మట్టి, గ్రానైట్ మాఫియా నడుస్తోందన్నారు. పెండింగ్ పనులను ఎందుకు పూర్తి చేయడంలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శేఖర్, వేణు, వేణు,నాగరాజు, మహిపాల్, దేవేందర్‌రెడ్డి, మధు, ఎరుకల శ్రీనివాస్, కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.